A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 30 బుధవారం, 26, జూలై ,2023 పేజీలు 4. వెల :4 /



## రైతులు పండించిన పంటకు

# మెరుగైన ధర కల్పించడమే లక్ష్యం.

### -11 ఆహార శుద్ధి పరిశ్రమలకు వర్చువల్‌గా సీఎం జగన్ శ్రీకారం.

### -ఆర్బీకేల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్న సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూలై 25:
రైతు పండించిన పంటకు మెరుగైన ధర కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రూ.1,719 కోట్లతో తలపెట్టిన 11 ఆహారశుద్ధి ప్రాజెక్టులకు మంగళవారం ఉదయం వర్చువల్ విధానంలో సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఆరు యూనిట్లకు ప్రారంభోత్సవం చేయగా.. ఇవాళ ఐదు యూనిట్లకు శంకుస్థాపన చేశారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులకు అదనపు విలువ చేకూర్చడం ద్వారా వాటికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆహారశుద్ధి పరిశ్రమలను ప్రోత్సహిస్తోందన్నారు. ఏటా 3.14 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్ల ద్వారా 925 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలుగుతుండగా.. 40,307 మంది రైతులకు మేలు జరగనుందన్నారు. వీటితోపాటు ఆర్బీకేలకు అనుబంధంగా నిర్మించిన 421 కలెక్షన్ సెంటర్లు, 43 కోల్డ్ రూమ్స్‌ను ముఖ్యమంత్రి రైతులకు అంకితం చేశారు. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం అవసరమైన ముడిసరుకును రైతుల నుంచి సేకరించే సందర్భంగా వారికి ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు మించి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది.



## ఒక్కో ఓటర్‌కు కిలో మటన్ పంచినప్పటికీ ఓడిపోయా: నితిన్ గడ్కరీ

గతంలో తాను ఓ ఎన్నికల్లో మటన్ పంచినప్పటికీ ఓడిపోయానని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాగపూర్ లో మహారాష్ట్ర స్టేట్ టీచర్స్ కౌన్సిల్ (ఎంఎస్‌టీసీ) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓటర్లు చాలా తెలివైనవారని, ఎవరికి ఓటు వేయాలో వారికి కచ్చితంగా తెలుసునని అన్నారు. రాజకీయ నాయకులు ప్రజల నమ్మకాన్ని, ప్రేమను సంపాదిస్తే చాలన్నారు. అప్పుడు డబ్బులు పంచడం, తాయిలాలు ఇవ్వడం, బ్యానర్లు, పోస్టర్లు వేయడం కోసం ఖర్చు చేసే అవసరం ఉండదన్నారు. ఇదే సందర్భంలో తాను ఎదుర్కొన్న అనుభవాన్ని వెల్లడించారు. గతంలో తాను ఒక్కో ఓటరుకు ఒక కిలో మటన్ పంపిణీ చేసిన తర్వాత కూడా ఎన్నికల్లో ఓడిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఓటర్లు చాలా తెలివైనవారని, ప్రతి అభ్యర్థి నుండి వారు ఎన్నికల సమయంలో వచ్చే డబ్బులు, ఇతరాలను స్వీకరిస్తారని, కానీ చివరకు తమకు సరైన లేదా నచ్చిన అభ్యర్థికే ఓటు వేస్తారని అన్నారు.

## చేతగాని ప్రభుత్వంతో నష్టం ఏంటనేది జగన్ పాలనతో తెలిసింది: చంద్రబాబు

- గత నాలుగున్నర ఏళ్లుగా ఏపీ ప్రజలు అనుభవిస్తూనే ఉన్నారని వ్యాఖ్య

- రాష్ట్రంలో ఏ రైతు కూడా సంతోషంగా లేడన్న టీడీపీ చీఫ్

- వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బంది పడుతున్నా సీఎం ఒక్క సమీక్ష జరపలేదని విమర్శ



చేతగాని ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉండలేరని జగన్ పాలనతో అందరికీ అర్థమైందని తెలుగుదేశం పార్టీ చీఫ్ చంద్రబాబు పేర్కొన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు అనుభవిస్తూనే ఉన్నారని విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదని చెప్పారు. రాష్ట్రంలో వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బంది పడుతున్నా సీఎం జగన్ పట్టించుకోవట్లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఏంచేయాలనే ఆలోచన లేదని, అధికారులతో ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా జరపలేదని మండిపడ్డారు. ఈమేరకు మంగళవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై విమర్శలు గుప్పించారు.జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలోని రైతులు అప్పుల పాలయ్యారని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రంలోని 93 శాతం రైతులు అప్పుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 7 శాతం కూడా వారి పిల్లలు ఉద్యోగం చేస్తూ డబ్బులు పంపిస్తే అప్పులపాలు కాకుండా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సగటు రుణం రూ.2,45,554 లుగా ఉందని, దేశంలో రైతుల అప్పు సగటున రూ.74 వేలు ఉందని చెప్పారు. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య రైతుల సగటు అప్పు నాలుగు రెట్లు ఎక్కువని వివరించారు.ఓ ఎకరా అమ్మి కట్టేద్దామని అనుకున్నా అప్పు మొత్తం తీరేలా లేదని, భూములకు విలువ లేకపోవడమే దీనికి కారణమని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలోనే కాదు.. ఎక్కడైనా సరే అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది, ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తే సాగు భూముల ధరలు పెరుగుతాయని చెప్పారు. అధికారంపై జగన్ కు ఉన్న వ్యామోహం, దోపిడీపై ఆయనకున్న ప్రేమ ఆంధ్రప్రదేశ్ కు శాపంగా మారే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు.

## మాదిగలంతా జగన్‌కు రుణపడి ఉంటారు

### :- ఆదిమూలపు సురేశ్

మాల, మాదిగల మధ్య టీడీపీ అధినేత చంద్రబాబు విభేదాలను సృష్టిస్తున్నారని మంత్రి ఆదిమూలపు సురేశ్ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడినప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. ఎస్సీలపై కేసులు పెట్టించిన చంద్రబాబును ఎలా నమ్మాలని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసినప్పుడు పెట్టిన కేసులను ఎత్తేయాలని ముఖ్యమంత్రిని కోరామని... మంద కృష్ణ మాదిగతో పాటు మాదిగలందరిపై పెట్టిన కేసులను ఎత్తేయాలని విన్నవించామని చెప్పారు. కేసులను ఎత్తేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. మాదిగలంతా జగన్ కు రుణపడి ఉంటారని తెలిపారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఈరోజు మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.



## ఈ నెల 27న రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బులు




దేశంలోని రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు తీసుకొచ్చిన పీఎం కిసాన్ యోజన పథకం నిధులను ఈ నెల 27న విడుదల చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ పథకం కింద ఇప్పటి వరకు 13 విడతలుగా రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం నగదు జమ చేసింది. తాజాగా 14వ విడత నిధులను ప్రధాని నరేంద్ర మోదీ 27న జమ చేయనున్నారు. రాజస్థాన్ లోని సికార్ లో జరిగే కార్యక్రమంలో ప్రధాని పాల్గొని, రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారని ఉన్నతాధికారులు వెల్లడించారు.పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతలుగా (రూ.2 వేల చొప్పున) రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. ఈ పథకం కింద సుమారు 8.5 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతోందని అధికారులు తెలిపారు. కాగా, ఈ పథకానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ నెంబర్ 155261 లేదా 1800115526 లేదా 011-23381092 నెంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# బనగానపల్లె నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయండి.

## -అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జులై 25:
బనగానపల్లె నియోజకవర్గం సమగ్రాభివృద్ధిలో... అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై కలిసికట్టుగా చిత్తశుద్ధితో కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా గారి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, బనగానపల్లె శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, డోన్, నంద్యాల ఆర్డీఓలు, సంబంధిత తాసిల్దార్లు, ఎంపీడీఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించాలని సూచించారనిఈ మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 4 గంటల పాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు. హౌసింగ్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, జలవరులు, ఆర్ అండ్ బి, ఇళ్ల పట్టాలు, రెవెన్యూ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగ సంస్థలు ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యం, విద్య, స్త్రీ సంక్షేమం తదితర శాఖల పురోభివృద్ధిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలపై ఎమ్మెల్యే సూచించిన అంశాలను నోట్ చేసుకొని నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద మాట ఇచ్చిన పనులన్నింటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న సురక్షలో మ్యుటేషన్ దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కుటుంబ తగాదాలు, కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను మినహాయించి మిగిలిన భూ సమస్యలన్నింటిని రెవెన్యూ రికార్డుల ప్రకారం క్లియర్ చేయాలన్నారు. వైఎస్ఆర్ జలయజ్ఞం కింద పూర్తయిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ అవుకు, కొలిమిగుండ్ల, బనగానపల్లె నియోజకవర్గంలో ఇళ్ల పట్టాలు అడుగుతున్నారని ఇంకా 15 వేల పట్టాలు మంజూరు చేయాలని సూచించారు. కొలిమిగుండ్ల మండలంలో 25 టీఎంసీల నీటి నిల్వకు మల్టీ పర్పస్ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్ లో అవుకు, అలుగనూరు రిజర్వాయర్లకు పూర్తిస్థాయిలో నీటిని నింపి సాగుకు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చాలా గ్రామాల్లో పందుల బెడద వుందని తరలింపుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.



జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భూ సమస్యలన్నీ రెవెన్యూ రికార్డుల మేరకు ఆన్లైన్ ద్వారా నిశితంగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఎస్సార్ బీసీ పరిధిలో బోగస్ పట్టాలు మంజూరు చేసిన వాటిపై పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచించిన మేరకు మైనింగ్ ప్రాంతాల్లో మృతదేహాల పూడ్చివేతకు అవసరమైన మట్టి తరలింపుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జల జీవన మిషన్ కింద మంజూరు చేసిన 79 పనుల్లో 18 పనులు పూర్తయ్యాయని మిగిలినవన్నీ వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

బనగానపల్లె శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించిన పనుల గురించి సుదీర్ఘంగా చర్చించి చాలా సమస్యలకు పరిష్కారం తీసుకొచ్చామన్నారు.

నియోజకవర్గ పరిధిలో మంజూరైన సచివాలయాలు, ఆర్బికేలు, హెల్త్ క్లినిక్స్ తదితరాలను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను సూచించారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు కోరిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పనులను ప్రాధాన్యత పరంగా పూర్తి చేయాలన్నారు. అసైన్మెంట్ భూ పంపిణీ, ఇళ్ల పట్టాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నంద్యాల, డోన్ ఆర్డీవోలు, నియోజకవర్గ మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల మార్కెట్ లో కూలిపోయిన స్లాబ్.

### -.ఒకరికి గాయాలు.

### -మున్సిపల్ అధికారులపై ఎన్.ఎం. డి.ఫిరోజ్ ఫైర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
నంద్యాల పట్టణంలో నీ కూరగాయల మార్కెట్లో మున్సిపాలిటీ కి సంభందించిన రూం స్లాబ్ కూలిపోయింది.ఈ సంఘటనలో ఒకరికి దెబ్బలు తగిలాయి.కూరగాయల మార్కెట్లో వున్న కొన్ని రూం లు శిధిలావస్థకు చేరుకున్నాయని అధికారుల దృష్టికి తీసుకుని పోయినా పట్టించుకోవడం లేదని భాదితులు పేర్కొంటున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.ఎం.డి.ఫిరోజ్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కూరగాయల మార్కెట్ లో ఎప్పుడో



నిర్మించిన దుకాణాలు శిథిలావస్థకు చేరుకున్న అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.మూడేళ్లకు ఒకసారి దుకాణాల బాడుగాలు 33 శాతం పెంచే దృష్టి మరమ్మత్తుల పై దృష్టి సారించ లేక పోతున్నారని విమర్శించారు.కూరగాయల మార్కెట్లో అవగాహన లేకుండా,ఎవరికి ఉపయోగ పడకుండా లక్షలు ఖర్చు చేసి నిర్మించిన షెడ్లు ఎవరికి ఉపయోగపడటం లేదన్నారు.మున్సిపల్ అధికారులు ప్రజా ధనాన్ని వృదాచేస్తున్నారని ఆరోపించారు.మార్కెట్లో కి ప్రజలు రావాలంటేనే భయపడి పోయే పరిస్థితులు వున్నాయని అన్నారు.కాల్వల్లో పూడికలు తేయకపోవడం వల్ల



దుర్గంధం వ్యాపిస్తుంది అని అన్నారు.కూరగాయల మార్కెట్ ప్రజల రోగాలకు నిలయంగా మారిందని పేర్కొన్నారు.అధికారులు ఇప్పటికైనా శిధిలావస్థలో వున్న దుకాణాలకు మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

# జగనన్న సురక్షకు విశేష ఆదరణ.- బసాపురం అబ్ధుల్ సలాం.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జులై 25 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అమలు చేస్తున్న చారిత్రాత్మక కార్యక్రమం అయిన జగనన్న సురక్షతో ప్రజలకు అవసరమైన పథకాలు లేదా సర్టిఫికేట్‌లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బసాపురం అబ్ధుల్ సలాం సూచించారు.మండల కేంద్రంలోని రెండవ సచివాలయంలో సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ అధ్యక్షతన మంగళ వారం జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగించారు.సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయంలో ప్రత్యేక జగనన్న సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బసాపురాం అబ్ధుల్ సలాం సూచించారు. ధృవపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి




ప్రవేశపెట్టిన ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలియజేశారు. మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఇప్పటికే విజయవంతంగా నిర్వహించడం తో అల్లగడ్డ నియోజకవర్గంలో గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు లేదా సర్టిఫికేట్‌లకు సంబంధించిన ఏతువంటి సమస్యల కోసం అయినా ప్రజలు 1902 ప్రత్యేక హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయవచ్చు అని తెలిపారు.ప్రజలు సత్వర సేవలను పొందే విధంగా ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే భిజెంద్రే రెడ్డి సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అబ్దుల్ సలాం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాయక్ నజీర్, ఎమ్మార్వో షేక్ మొహిద్దిన్, ఏ ఓ సుధాకర్,ఈఓ నాగేంద్ర,ఇతర అధికారులు నాయకులు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటరీలు, పాల్గొన్నారు.




# నంద్యాల జిల్లా విద్యా సంస్థలు బంద్ విజయవంతం

### ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న బంద్ విజయవంతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
రాష్ట్ర వ్యాప్తంగా వున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నరాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ సందర్భంగా రెవల్యూషనరి విద్యార్థి సంఘం విద్యాసంస్థలు బంద్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా%=ాఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలు తీష్టవేసి వున్నాయి, ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో ఇంతవరకు పూర్తిగా పాఠ్య పుస్తకాలు అందలేదన్నారు. పెదవిద్యార్థులను ఉన్నంతచదువులకు దూరంచేసే %స్త్రశీ% నెంబర్ 77 ను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. అదేవిధంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను నియాంత్రించాలని కోరారు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా. అనేక మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని పేర్కొన్నారు. అలాగే డిగ్రీ కాలేజీ విద్యార్థులపై. భారం పడకుండా స్కాలషిప్ ఫీజు రియాంబర్స్మెంట్ ఇరవై వెలారుపాయలు నేరుగా కాలేజీల యాజమాన్యం అకౌంట్స్ లో జమ చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రెండు వేల రూపాయలు కాస్మొటిక్ చార్జీలు పెంచి గత నాలుగు నెలలుగా పెండుగులోఉన్న భాకాయిలను విడుదలచేయాలనీ డిమాండ్ చేశారు.

# విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం తలపెట్టిన బంద్ నంద్యాలలో విజయవంతం .

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్–ఏఐఎస్ఏ – బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహించి, అనంతరం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్ నందు నిరసన తెలియజేయడం జరిగిందని నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, జిల్లా కార్యదర్శి నాగార్జున, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు శివకృష్ణ యాదవ్ లు తెలిపారు.



# బిజెపి రాజకీయ క్రీడ ఆడుతుంది.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
మాణిపూర్ లో ఆదివాసులు వాళ్ల మీద బిజెపికి ఎటువంటి ప్రేమ లేదని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. ఎస్ఎండి యూనుస్ తీవ్రంగా మండి పడ్డారు.

ఆదివాసులపై హింసరచన కొనసాగుతుంది. మే 4న జరిగిన హింసాకాండలో 73 మందికి పైగా మరణించారు. మే 28న 40 మందిని పారామిలిటరీ దళాలు కాల్చేసినట్లు ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ స్వయంగా ప్రకటించారు. అధికారిక లెక్కల ప్రకారమే 113 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు.1809 ఇళ్లు కాలిపోయాయి, 170 చర్చీలు ధ్వంసం అయ్యాయి. 46,145 మంది ఇళ్ళు వదిలి పారిపోయారు. 26,358 మందిని 178 సహాయ శిబిరాలకు తరలించబడ్డారు. కర్ఫ్యూ విధించడం తోపాటు కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. 355 అధికరణ విధించారు. భారత సైన్యం దాదాపు 10,000 మంది సైనికులు, పారామిలిటరీ బలగాలతో వెళ్లింది. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేయబడ్డాయి. అయినా హింస ఆగలేదు. ఇంత జరుగుతున్నా ప్రధానమంత్రి మోడీ కర్నాటక ఎన్నికలు జరిగినన్ని రోజులు మణిపూర్ మారణ హోమాన్ని పట్టించుకోలేదు. ఆ తర్వాత కూడా స్పందించలేదు. విద్వేషం రెచ్చగొట్టే కేరళా స్టోరీ సినిమా గురించి 17 ట్వీట్లు చేసిన ప్రధానికి, విద్వేష మంటల్లో తగలబడి పోతున్న మణిపూర్ హింసను ఆపమని ఒక్క మాట చెప్పడానికి కూడా నోరు రాలేదు. ఆ రాష్ట్రానికి చెందిన ఒలింపిక్ ఛాంపియన్ మేరి కోమ్ లాంటి వారు వేడుకొంటున్నా హింసను ఆపడానికి, శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు. మిలిటరీని, అధికార యంత్రాంగాన్ని, అసాంఘిక మూఠాలను వాడుకొని దాడులు, దౌర్జన్యాలు చేసి ఆదివాసీ గిరిజనులను అణిచివేయాలని చూస్తున్నారనేది ముఖ్య మంత్రి బిరేన్ సింగ్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటనలు చూస్తే అర్ధమవుతుంది. వారి మాటలు హింసను మరింత రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి తప్ప శాంతి నెలకొల్పాలని కోరుకున్నట్లు తెలిపారు.



# జూలై 31న ఆదోని లో మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేద్దాం.



ఆంధ్ర ప్రగతి ఆదోని జూలై 25:
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనకై ఆగస్టు రెండో వారంలో హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహా సభను మరియు జూలై 31న ఆదోనిలో జరిగే మాదిగల విశ్వరూప సన్నాహక సభను విజయవంతం చేయడానికై ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి గిడ్డయ్య మాదిగ పట్టణ అధ్యక్షులు గుమ్మల బాలస్వామి మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం జగన్ మాదిగ అధ్యక్షతన స్థానిక ఆదోని మున్సిపల్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధులుగా బండారి హనుమంతు మాదిగ ఎం ఎస్ పి జిల్లా కోకన్వీనర్ ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు లక్ష్మన్న మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు పిఎస్ వీరేష్ మాదిగ ఎస్ బాలన్న మాదిగ ఎస్వి నాగప్ప మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ జులై 31న స్థానిక ఆదోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నందు మాదిగల మరో విశ్వరూప సన్నాహక సభకు ముఖ్య అతిథులుగా శ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్నారు కావున ఆదోని నియోజకవర్గ గ్రామ పట్టణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ భారీ ఎత్తున పాల్గొని మినీ సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అందులో భాగంగానే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి గిడ్డయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆదోని మండల గ్రామాలు ప్రచారం చేసి జనాలను తరలించాలి ఆదోని పట్టణంలో గుమ్మల బాలస్వామి మాదిగ ఆధ్వర్యంలో ప్రచారం చేయాలి ఆయా వార్డులకు ఇన్చార్జులుగా వేయడం జరిగింది గుమ్మల బాలస్వామి మాదిగ అరుణ్ జ్యోతి నగర్, శ్రీరామ్ నగర్ విజయనగర్ కాలనీ రాయ్ నగర్, పై కొట్టాల, కోడల్పేట్, ఎం జగన్ మాదిగ ఇంద్రనగర్, మండగిరి, రాజీవ్ గాంధీ నగర్, బలరాం, ఎం ఎం కాలనీ, బెండమెట్ట, టి ఈరన్న మాదిగ, ఆధ్వర్యంలో కల్లుబావి, భీమిరెడ్డి కాలనీ, భాస్కర్ రెడ్డి నగర్, శంకర్ నగర్, ఆర్ఆర్ కాలనీ, పంజరపోల్,వి. మణికంఠ మాదిగ, బుడేకల్ కరువు గేరి, శుక్రం పేట, ప్రశాంత్ నగర్, దండుగేరి, హెచ్ నరసింహులు మాదిగ అమరావతి నగర్ శివ శంకర్ నగర్ మహాత్మా గాంధీ నగర్, వీరిని ఈ వార్డులకు ఇన్చార్జీలుగా నియమిస్తూ మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ తలపెట్టిన ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ లో మాదిగల మరో విశ్వరూప మహాసభను మరియు జులై 31న జరిగే మాదిగల విశ్వరూప సన్నాహక సభను విజయవంతం చేసుకోవడానికి ప్రచారాలు చేసి వాడవాడల నుండి భారీ ఎత్తున ప్రజలను తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ నరసింహ జివిస్ దత్తు లోకదాల్ గణేష్ దిబ్బనకల్లు అంజినప్ప రామంజి మను తదితరులు పాల్గొన్నారు.

## వెజిటబుల్ సోలార్ డిహైడ్రేషన్ యూనిట్‌లను

# ప్రారంభించిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి కల్లూరు జూలై 25:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రంలోని పలు జిల్లాలలో శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు జిల్లాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలనే సదుద్దేశంతో "పీఎంఎఫ్ఎంఈ" (ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజ్ స్కీం), ఏపీఎఫ్పిఎస్ (ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ) ద్వారా ఏర్పాటు చేసిన వెజిటేబుల్ సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అందులో భాగంగా ఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు మండలం తడకనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన,పాణ్యం శాసనసభ్యులు,కాటసాని రాంభూపాల్ రెడ్డి , గ్రామ సర్పంచు షహేరబీ, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కల్లూరు ఎంపిపి శారద,




స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపిఎంఐపి పిడి ఉమాదేవి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు మెరుగైన ధర కల్పించడమే లక్ష్యం

రైతులకుఅండగా ఆర్బీకేలు..
మార్కెట్లో రైతులకు ధరలు తగ్గినప్పుడు ఆర్బీకేలు జ్యోకం చేసుకుని.. రైతులకు తోడుగా ఉండే కార్యక్రమం చేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. రూ.8 వేల కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేశామని, చిత్తూరులో మూడు, అన్నమయ్యలో ఒకటి..చొప్పున ఆహారశుద్ధి కేంద్రాలు ప్రారంభించామన్నారు. దాదాపు 14,400 మెట్రిక్ టన్నులకు సంబంధించి పండ్లు, టమాటాలు, ఇతర కూరగాయలు కొనుగోళ్లకు, ఆయా రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 13 సెకండ్రీ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని సీఎం జగన్ తెలిపారు. మిల్లెట్స్‌కు పీడీఎస్‌లో అనుసంధానం చేసింది కూడా మన రాష్ట్రం ఒక్కటేనని, ఎంఎస్‌పీ ఫర్ మిల్లెట్స్ అనే కార్యక్రమం కూడా దేశంలో ఎక్కడా జరగని విధంగా ఆర్బీకేల ద్వారా మంచి ధరను ప్రకటించింది మన రాష్ట్రమే అని ఆయన తెలిపారు.

ప్రతి జిల్లాకు ఒక సెకండ్రీ ప్రాసెసింగ్ సెంటర్..
రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక సెకండ్రీ ప్రాసెసింగ్ సెంటర్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఈ సెకండ్రీ ప్రాసెసింగ్ యూనిట్స్ కూడా 7,200 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో తీసుకురావడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. మార్కెట్లో రైతులకు ఇంకా మంచి ధరలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఆర్బీకే పరిధిలో కోల్డ్ రూమ్స్, ఉత్పత్తుల సేకరణ కేంద్రాలను మ్యాపింగ్ చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇలా చేయడం వల్ల ప్రైమరీ ప్రాసెసింగ్ అంటే.. గ్రేడింగ్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో జరిగే అవకాశం ఉంటుందన్నారు. కేంద్రం మద్దతు ధర ఇవ్వని పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా మద్దతు ధర కల్పిస్తోందన్నారు.

సీఎం ప్రారంభించిన యూనిట్లు ఇలా..
సీఎం జగన్ ప్రారంభించిన ఆరు ప్రాజెక్టుల్లో నాలుగు టమాటా విలువ ఆధారిత యూనిట్లు, ఒక మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్, ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు ఉన్నాయి. ఆపరేషన్ గ్రీన్స్ కింద ఒక్కొక్కటి రూ.5.5 కోట్లతో అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం తుమ్మగుంటపల్లి, చిత్తూరు జిల్లా గంగవరం మండలం పత్తికొండ, బైరెడ్డిపల్లి మండలం చప్పిడిపల్లి, సోమల మండలం కామిరెడ్డివారిపల్లెల్లో నాలుగు టమాటా విలువ ఆధారిత యూనిట్లను ఏర్పాటు చేశారు. ఈ నాలుగు యూనిట్ల ద్వారా 60 మందికి ఉపాధి, 2,414 మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది. విజయనగరంలో రూ.4 కోట్లతో నిర్మించిన ఆరోగ్య మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఏటా 7,600 టన్నుల ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ద్వారా రాగిపిండి, మిల్లెట్ చిక్కీలు, బిస్కెట్లు, సేమ్యా తయారు చేస్తారు. కర్నూలు జిల్లాలో ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం ఒక్కో యూనిట్ రూ.లక్ష చొప్పున రూ.కోటితో 100 సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లు (సూక్ష్మ పరిశ్రమలు) ఏర్పాటు చేశారు. మరోవైపు రూ.1,692 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఐదు ఆహారశుద్ధి పరిశ్రమలకు సీఎం వైఎస్ జగన్ భూమిపూజ చేశారు. సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామం వద్ద 11 ఎకరాల్లో రూ.75 కోట్లతో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ వేరుశనగ నూనె, పీనట్ బటర్, చిక్కీ, రోస్టర్డ్ సాల్టెడ్ పీనట్స్ తయారు చేస్తారు. ఏటా 55,620 టన్నుల వేరుశనగను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటవుతోంది. ఆపరేషన్ గ్రీన్స్ స్కీమ్‌లో భాగంగా ఒక్కొక్కటి రూ.5.5 కోట్ల అంచనాతో అనంతపురం జిల్లాలో కల్యాణదుర్గం, కుందుర్పి, సత్యసాయి జిల్లాలో చెన్నేకొత్తపల్లిల్లో టమాటా ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క యూనిట్ సామర్థ్యం ఏటా 3600 టన్నులు.

ఉద్యాన రైతుల కోసం..
ఉద్యానపంట ఉత్పత్తుల నిల్వ, గ్రేడింగ్ కోసం గ్రామస్థాయిలో రూ.63.15 కోట్లతో నిర్మించిన 421 కలెక్షన్ సెంటర్లు, రూ.5.37 కోట్లతో నిర్మించిన 43 కోల్డ్ రూమ్స్‌ను సీఎం వైఎస్ జగన్ రైతులకు అంకితం చేశారు. 1,912 ఆర్బీకేలకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన ఈ కలెక్షన్ సెంటర్ల సామర్థ్యం ఒక్కొక్కటి వందటన్నుల వంతున మొత్తం 42,100 టన్నులు. ఈ సెంటర్ల ద్వారా 1.80 లక్షలమంది రైతులకు మేలు జరగనుంది. అలాగే 194 ఆర్బీకేలకు అనుబంధంగా ఒక్కొక్కటి 10 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 43 కోల్డ్ రూమ్స్ ద్వారా 26,420 మంది రైతులు లబ్ధి పొందనున్నారు

# సహాయక చర్యల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

(బొల్లారం ) భారీ వర్షాల కారణంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో భారీగా వరద నీరు చేరింది. ఈ సందర్భంగా సోమవారం బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. కాలనీలో భారీగా చేరిన వరద నీరును జెసిబి సహాయంతో తొలగించే ఏర్పాట్లు చేశారు. పలు గృహాల్లోకి వరద నీరు చేరుకోవడంతో స్థానికుల ఇబ్బందులను గమనించి పారిశు ధ్య సిబ్బందితో సహాయక చర్యలకు దిగారు. వరద నీటిని సిబ్బందితో తొలగించే చర్యలు తీసుకున్నారు. మరోసారి వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని బస్తీ వాసులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ , మాజీ ఎం.పీ.టీ.సీ రాజు శ్రీకాంత్ (కౌన్సిలర్ నవీన్ బస్తీ వాసులు, పరిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్‌లో ప్రజలకు రక్షణ కరువు

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

(నారాయణ ఖేడ్
గత కొన్ని నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో ప్రజలపై,కొన్ని తెగలపై, మహిళల పై జరుగుతున్న దాడులు, అత్యాచారాల పై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, మహిళలను వివస్త్రలను చేసి కాల్చి చంపుతున్నా చూస్తూ ఊరుకుంటున్న మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు.మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్ల కు మతపరమైన రంగు అంటిస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఆ ప్రజలకు సంఘీభావంగా లిఈరోజు నారాయణఖేడ్ చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయబడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి ఏరియా కమిటీ నాయకులు కొౌతారి నర్సింలు ,అరుణ్ నాయకులు శంకర్, విజయ్, రవి, బస్వరాజు,నితిన్, తదితరులు పాల్గొన్నారు.




# పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ ధర్నా...

### - ఎస్ ఎఫ్ ఐ

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా 25:
నంద్యాల పట్టణంలోని ఈ ఎస్సీ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారుపాల్గొన్నారు.
ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 8 కోట్ల రూపాయలతో నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ పనులు ప్రారంభించారు అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగునర్ర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి కూడా ఆ భవన నిర్మాణ పనులు చేపట్టలేదని మండిపడ్డారు. పాలిటెక్నిక్ చదవడానికి దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ లేక దగ్గరలోని ప్రైవేట్ హాస్టల్లో నెలకి 4000 రూపాయలు కట్టి హాస్టల్లో ఉంటున్నారు ప్రైవేట్ హాస్టల్లో కూడా విద్యార్థులకు విశాలమైన గదులు లేక చిన్న చిన్న ఇరుకు గదులలోనే ఇరుక్కొని అక్కడ భోజనం బాలేకపోయినా దిక్కులేని పరిస్థితుల్లో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. వెంటనే ఆ కళాశాల హాస్టల్ పనులు పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇస్మాయిల్,అఖిల్, మహేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిరోధం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి.




ఆంధ్ర ప్రగతి గుంటూరు జూలై 25:
మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి అందరూ సమాజంలోని ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి అని రాష్ట్ర అక్రమ రవాణా నిరోధక యూనిట్స్ మరియు మహిళా రక్షణ విభాగం సి.ఐ.డి. ఎస్.పి శ్రీమతి కె.జి.వి. సరిత పిలుపునిచ్చారు. డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మానవ అక్రమ రవాణా అవతరించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మానవ అక్రమ రవాణా ద్వారా తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, అమాయకులు జీవితాలు బలి అవుతున్నాయని శ్రీమతి సరిత ఆవేదన వ్యక్తం చేసారు.మంగళవారం గుంటూరు సి.ఐ.డి. ప్రాంతీయ కార్యాలయం లో ఈ నెల 30 వ తేదిన జరగనున్న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని విముక్తి, హెల్ప్ సంస్థలు రూపొందించిన ప్రచార గోడ పత్రికను శ్రీమతి సరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీమతి సరిత మాట్లడుతూ మానవ అక్రమ రవాణా నుండి కాపాడబడిన బాధితులను వివక్షకు గురి చేయకుండా, వారు తిరిగి మరో సారి అక్రమ రవాణా కు గురికాకుండా ఉండేందుకు వారికి రాష్ట్ర పభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలు వారికీ అందేలా కృషి చేయాలని ఆమె స్వచంద సంస్థలకు సూచించారు. బాధితుల సమస్యలను, అనుభవాలను ఆకళింపు చేసుకోవడం ద్వారా మానవ అక్రమ రవాణా ఎలా అరికట్టాలి అని చర్చించు కొని సరైన ప్రణాళికను రూపొందించుకోవాల్సిన అవసరముందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ వి. భాస్కర్, విముక్తి సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి అపూర్వ, నాయకులు లావణ్య, దుర్గ, నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

### -వ్యవసాయ విస్తరణ అధికారి . దత్తు.



చౌటకూర్).. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని రైతులు రైతు బీమా ఇప్పటివరకు చేసుకొని వారు 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వరకు ఉన్న ప్రతి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని చౌటాకూరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దత్తు తెలిపారు. రైతు బీమా చేసుకునే వారు డైరెక్టుగా ఎవరిపైన అయితే భూమి పట్టా పాస్ బుక్ ఉన్నదో వారే డైరెక్ట్ గా వెళ్లి వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చి రైతు బీమా చేయించుకోగలరని తెలిపారు. పట్టా పాస్బుక్ ఉన్న రైతు కాకుండా వేరే వాళ్ళు తెచ్చిన దరఖాస్తును తీసుకోబడదు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా రైతుల కోసం ప్రతిష్టాత్మక%శీ%గా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం ను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.రైతులు గమనించి రైతు బీమాకు తొందరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .రైతు బీమా కు కావలసిన పత్రాలు: రైతు బీమా దరఖాస్తు ఫారం పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామీని ఆధార్ కార్డు జిరాక్స్.లు తీసుకుని రావాలన్నారు.

# దళితుల పై దాడులు అరికట్టాలి

రేగోడ్)
తెలంగాణ రాష్టంలో దాడులను దళిత సంఘాలు ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని. దళిత సంఘం అధ్యక్షుడు దేవరాజ్ అన్నారు. దేశంలో ఇంత దాడులు ఆళర్లు జరుగుతున్న కేంద్రప్రభుత్వం చేతులు మూసుకొని కూర్చుంటే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయి అన్నారు. తెలంగాణ రాష్టంలో దళితులపై దాడులు జరుగుతునే ఉంటాయి అందుకే నాయకులని మన రాష్టం నుండి మన అందోల్ నియోజకవర్గం నుండి తరిమి కొట్టాలని అన్నారు. భాద్యత మనపై ఉన్నది త్వరలో జరగబోయే ఎన్నికలకు మన దళిత సంఘాలు బీజేపీ ని ఓటు ధ్వారా తరిమి కొట్టాల్సిన బాధ్యాత మనపై మన దళిత సంఘాల పై ఉందని ఉమ్మడి రేగోడ్ మండల దళిత సంఘ అధ్యక్షుడు దేవరాజ్ పిలుపునిచ్చాడు.

-కొండను తవ్వి ఎలుకను పడుతున్న మున్సిపాలిటీ
-మున్సిపల్ అధికారుల చర్యలకు మోకాలడ్డుతున్నదెవరూ?
-పద్మావతినగర్ సొసైటీకి అధికార పార్టీ అండదండ!
-అభివృద్ధి మంత్రం... సొసైటి సభ్యులపై ఆర్థిక భారం
-వర్షపు నీటి దారి మళ్లింపు సాధ్యమేనా!
-ప్రజాప్రతినిధులు తానా అంటే తందానా అంటున్న అధికారులు.

## అభివృద్ధి పేరుతో మున్సిపాలిటీపై పడుతున్న

# భారానికి తప్పేవరిది!

అభివృద్ధి పేరుతో మున్సి పాలిటీ కి రూ 8 కోట్ల భారం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 25:

ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తారు. ప్రభుత్వ శాఖలపై భారం పడితే ఆ భారాన్ని ప్రజలు మోయాల్సి వస్తుంది. పన్నులు చెల్లించే ప్రజలు ప్రభుత్వ శాఖల నుంచి సేవలను కోరతారు. నంద్యాల జిల్లా కేంద్రంలో శ్రీనివాసనగర్ సొసైటీ విస్తరణలో భాగమైన పద్మావతినగర్ సొసైటి అక్రమనను నంద్యాల మున్సిపాలిటి రూ.8 కోట్ల భారాన్ని మోస్తుంది. ఆ భారం పన్నుల రూపంలోనే ప్రజలు చెల్లించకతప్పదు.. వర్షపు నీరు పారకాన్ని అదుపు చేయడం ఎవరికి సాధ్యం కాదు. అలాంటిది నంద్యాల మున్సిపాలిటి వర్షపు నీటిని దారి మళ్లించే సాహసానికి పూనుకుంది. కెసి కెనాల్ గంగమ్మ తూముకు అనుసంధానమైన చానల్ ను పద్మావతినగర్ సొసైటి మింగేసింది. అధికారులు చానల్ ఆక్రమణను కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో పద్మావతినగర్ సొసైటీ సభ్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. సొసైటికి అధికార పార్టీ అండదండలు ఉండటంతో మున్సిపల్ అధికారులు మౌనం వహించాల్సి వస్తుంది. ప్రజా ప్రతినిధులు తానా అంటే తందానా అనడం అధికారుల వంతుగా మారింది. కెసి కెనాల్ చానల్ ఆక్రమణను తొలగించాల్సిన అధికారులు కొండను త్రవ్వి ఎలుకను పడుతున్న చందంగా అభివృద్ధి మంత్రాన్ని జపిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే...నంద్యాల చిన్న చెరువు గంగమ్మ తూము నుంచి కెసి కెనాల్ పిడబ్ల్యూడ్ చానల్ ఎస్బిఐ కాలనీ మీదుగా పద్మావతి నగర్ నుంచి సలీంనగర్ సమీపంలో చామకాల్వలో సాగు, వర్షపునీరు కలుస్తుంది. సుమారు 20 ఏళ్ళ క్రితం పద్మావతినగర్ పొలాలు చానల్ ఆయకట్టు క్రింద ఉన్నాయి. నంద్యాల అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేయడంతో నంద్యాల నడిబొడ్డులో పద్మావతినగర్ లే అవుట్ ఆవిర్భవించింది. లే అవుట్ అనుమతుల సమయంలో డిటిసిపి కొన్ని షరతులను విధించింది. మున్సిపల్ ఉన్నతాధికారులు విధించిన షరతులు సొసైటీ కాలగర్భంలో కలిపేసింది. ఇదంతా నాణెంకు ఒక వైపు అయితే మరో వైపుఆసక్తికరమైన కోణం వెలుగు చూసింది. సొసైటి ఆక్రమణలను పాలకులు కప్పి పుచ్చే ప్రయత్నంలో భాగంగా అభివృద్ధి మంత్రాన్ని భుజానికి ఎత్తుకున్నారు. సొసైటి చానల్ ను ఆక్రమించడంతో గంగమ్మ తూము నుంచి వచ్చే సాగు నీరుతోపాటు వర్షపు నీటిని సొసైటి మురుగు కాల్వకు అనుసంధానం చేసింది. నంద్యాలలో చినుకుపడితే పద్మావతినగర్ ప్రధాన రహదారి జలపాతాన్ని తలపిస్తుంది. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతూ వచ్చాయి. ఇందులో నుంచి బయట పడేందుకు అందుకు గల కారణాలను అన్వేషించిన మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. చానల్ ఆక్రమణలను ప్రక్కన పెట్టి సాగు, వర్షపు నీరు బయటకు పంపించేందుకు సులువైనమార్గాన్ని ఎంచుకున్నారు. అందులో భాగంగా స్టేడియం వద్ద ఒక కాల్వ నిర్మాణానికి నడుం బిగించారు. సమీపంలో సొసైటిలోని కీలక వ్యక్తికి చెందిన ప్లాట్ ఉండటంతో ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ళకు తలొగ్గిన మున్సిపల్ అధికారులు కాల్వ నిర్మాణం కోసం తీసిన గుంతను పూడ్చి వేయాల్సి వచ్చింది. ఇదంతా 8 ఏళ్ళ క్రితం చోటు చేసుకుంటే తాజాగా సొసైటి చానల్ ఆక్రమణపై ఉక్కుపాదం మోపాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు మున్సిపాలిటిపై రూ. 8 కోట్ల భారం పడే నిర్ణయం తీసుకోవడం సంచలనంగా కనిపిస్తుంది. నంద్యాల మున్సిపాలిటీ నుంచి పద్మాపతినగర్ ఆర్చి వరకు రోడ్డును ఎత్తు చేయడంలో భాగంగా సిమెంట్ నిర్మాణాన్ని చేపట్టింది. ప్రధానంగా పద్మావతినగర్ ప్రధాన రహదారిని జల ప్రళయం నుంచి కాపాడటంలో భాగంగా మురుగు కాల్వలను, కల్వర్టులను, రెండు వైపుల రోడ్డు నిర్మాణానికి పూనుకుంది. సాగు, వర్షపు నీరును చామకాల్వ వైపుకు మళ్లించే



ప్రయత్నంలో భాగంగా అలెన్ సోలెన్ షోరూమ్ ప్రక్కన రూ.15 లక్షలతో మురుగు కాల్వను నిర్మించింది. స్టేడియం వద్ద 50 అడుగుల రహదారికి అడ్డంగా రూ.10 లక్షలతో కల్వర్టును నిర్మించింది. అనుసంధానంగా గెలివి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వద్ద ప్రధాన రహదారికి అడ్డంగా రూ. 25 లక్షలతో కల్వర్టు నిర్మాణం సాగుతుంది. నంద్యాల మున్సిపాలిటి నుంచి మొదటి విడతగా ప్రధాన రహదారికి ఒక వైపు రూ. 1.70 కోట్లతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. మున్సిపాలిటి నుంచి పద్మావతినగర్ ఆర్చి వరకు ఇరువైపుల రోడ్డు నిర్మాణానికి రూ.8 కోట్ల వరకు వ్యయం అవుతుందని మున్సిపల్ అధికారులు అంచనా వేస్తున్నారు. రాజాథియేటర్ సమీపం నుంచి చానల్ విస్తీర్ణాన్ని సొసైటీ తగ్గించడంతో చిన్న వర్షం పడితే పద్మావతినగర్ ప్రధాన రహదారిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చానల్ ఆక్రమణను తొలగించాల్సిన అధికార, ప్రజా ప్రతినిధులు అందుకు భిన్నంగా అభివృద్ధి పేరుతో రూ. కోట్లు వెచ్చిస్తున్నారు. మున్సిపాలిటిపై పడుతున్న భారానికి తప్పెవరిదన్నది కాలమే నిర్ణయించాలి. అభివృద్ధి మంత్రం సొసైటి సభ్యులపై ఆర్థిక భారం పడ నున్నడం కొసమెరుపు. కేసికెనాల్ పిడబ్ల్యూ ఛానల్ ఆక్రమణలను అరికట్టాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధులకు వంత పాడుతూ, కోట్ల రూపాయలు అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని వెచ్చించి రోడ్డు ఎంత ఎత్తుగా వేసిన, వర్షం పడితే పద్మావతి నగర్ జలమయం కావడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.







## మహిళలు స్వశక్తితో ఎదగాలి

### : ఆనంద్ కృష్ణా రెడ్డి

**- బిజెపి పార్టీలో చేరిన 20 మంది మహిళలు**



(బొల్లారం ిమహిళా సాధికారత సాధించాలంటే సంఘటితంగా అన్ని రంగాల్లో ముందుకు వచ్చి ప్రతిభను చాటుకోవాలని బొల్లారం బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో భాగంగా సరితా రెడ్డి తో పాటు మరో 20మంది మహిళలను ఆనంద్ కృష్ణా రెడ్డి బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సరితా రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని, బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆనంద్ కృష్ణా రెడ్డి అన్న గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు, కులమతాలకు అతీతంగా అందిస్తున్న తోడ్పాటును చూసి పార్టీలో చేరుతున్నట్లు ఆమె చెప్పారు. తాము కూడా సేవా కార్యక్రమాలలో భాగస్వామి కావాలని భావించి పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీ అభివృద్ధి కోసం తామంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. తాను కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని,ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ముందుండి నడిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకురాలు మేఘనా రెడ్డి, రోహిత్ సింగ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావు స్ఫూర్తితో స్వచ్ఛ జహీరాబాద్ ప్రారంభించిన ఢిల్లీ వసంత్ బృందం



(జహీరాబాద్ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు స్ఫూర్తితో... స్వచ్ఛ జహీరాబాద్ కార్యక్రమాన్ని బి.ఆర్.యస్ పార్టీ నాయకులు ఢిల్లీ వసంత్ నిర్వహించారు, జహీరాబాద్ పట్టణంలోని పలు వాడలల్లో ఢిల్లీ వసంత్ బృంద సభ్యులు పుర ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు, తమ నివాసాల చుట్టూ మురుగు నీరు చేరకుండా చూసుకోవాలి అని, పరిసరాల్లో చెత్త చెదారాన్ని చేరకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా సీజనల్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన అన్నారు, ఈ స్వచ్ఛ జహీరాబాద్ కార్యక్రమాన్ని స్థానిక వ్యాపారులు, విద్యావేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ అధికారులు, భాగస్వామ్యం పంచుకొని ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సందర్భంగా ఢిల్లీ వసంత్ కోరారు, ఈ కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ బృంద సభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బరూర్ దత్తాద్రి ముదిరాజ్, తార్లపల్లి రమేష్, శివాజీ, విష్ణు వర్ధన్, గోపాల్, సంతోష్, శివ, మనోజ్, సుశాత్, స్టీవెన్, తదితరులు పాల్గొన్నారు

## డెకన్య లో విషాదఛాయలు కరెంట్ షాక్ తగిలి ఒకే ఇంటిలో ఇద్దరు భార్యాభర్తలు మృతి

### -అనాథలు అయిన చిన్నారులు



,( ఝరాసంగం

ఝరాసంగం మండల పరిధిలోని, బిడకన్న గ్రామానికి చెందిన, ముక్కనగారి, దేవదాసు తండ్రి పెంటప్ప(,34 ), తన పనిపై మంగళవారం మధ్యాహ్నం, జహీరాబాద్ వెళ్ళగా,అతని భార్య, మరియమ్మ వయసు,(32 ), మరియమ్మ పొలం పనులకై వారి యొక్క చెరుకు తోట వద్దకు వెళ్లగా, అట్టి చెరుకు తోట చుట్టూ అడవి పందుల వస్తున్నాయని, పొలం చుట్టూ జీ వైర్ బిగించినారు. కరెంటు సప్లై ఉన్న అట్టి వైరును, గమనించకుండా పొలంలోకి వెళుతుండగా, కరెంట్ తీగ తగిలి, మరియమ్మ,అక్కడే మరణించినది, ఆమె భర్త, దేవదాసు జహీరాబాద్ నుండి ఫోన్ చేసిన లేపడం లేదని , ఇంటికివెళ్లి అతను కూడా, వారి పొలానికి వెళ్ళినాడు, అక్కడ మరియమ్మ చనిపోయినది చూసి, అట్టి శవాన్నిముట్టుకోగా అతను కూడా కరెంట్ షాక్కు గురై అక్కడే చనిపోయినాడు , ఇట్టి శవాలను పక్కన ఉన్న పొలాల వారు చూసి ఝరాసంఘం పోలీసు వారికి, సమాచారం తెలియపరచగా, పోలీసు వారు అక్కడికి వెళ్లి అట్టి శవాలను,పోస్టుమార్టం గురించి జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.